# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 27-యేసు లాజరును లేవుట

(JESUS RAISES LAZARUS)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**

## 27-యేసు లాజరును లేపుట

(JESUS RAISES LAZARUS)



## *27-యేసు లాజరును లేపుట* (JESUS RAISES LAZARUS)

*యోహాను 11:1-44*

మార్త, మరియ, లాజరు గృహములో ఉండుటకు యేసు ఇష్టపడేవాడు. ఒక దినము లాజరు రోగియై మరణించెను. అతనిని తిరిగి బాగు చేయుటకు యేసు అక్కడలేడు. లాజరు స్నేహితులు లాజరు శరీరమును తీసుకొనివెళ్ళి సమాధిలో ఉంచినారు. (ఈ విధంగానే అనేకులు సమాధి చేయబడుదురు.) నాలుగు దినముల తర్వాత యేసు వారిని దర్శించుటకు వచ్చెను. లాజరును సమాధిలో ఉంచిన స్థలమునకు యేసు వెళ్ళెను. లాజరును బ్రతికించమని యేసు దేవుని ప్రార్థించినాడు. తరువాత బిగ్గరగా "లాజరు లేచి బయటకు రా!" అని పిలిచినాడు. లాజరు లేచి బయటకు వచ్చెను. "అతనికి చుట్టిన సమాధి గుడ్డలను విప్పి అతనిని పోనిమ్మని" యేసు చెప్పెను. తరువాత లాజరు తన సహోదరీలు ఉన్న గృహమునొద్దకు వెళ్ళెను. లాజరు చనిపోయి తిరిగి బ్రతికినందున అక్కడ ఎంతో సంతోషము వెల్లివిరిసింది. యేసు అక్కడ ఉన్నవారికి ఈ విధముగా చెప్పాడు. "సమస్త జీవము నాలోనుండే వచ్చును." యేసు మనతో కూడా ఈ విధముగా చెప్పుచున్నాడు. "నేను జీవించుచున్నాను గనుక, మీరును జీవించెదరు."

ప్రార్థన

ప్రియ ప్రభువైన యేసు! మేము చనిపోయినప్పుడు మేము కూడా పరలోకములోనికి నీతో కూడా శాశ్వతముగా ఉండురీతిగా మాకు విశ్వాసము దయచేయుము. ఆమెన్

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 11:25 అందుకు యేసు-"పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును."

## బైబిల్ లోని జీవులు

# సీతాకోక చిలుక







సీతాకోక చిలుక జన్మించాలంటే గొంగళిపురుగు ఒక గూడులోనికి వెళ్ళి అనగా ప్యూపా దశలోనికి వెళ్ళి చనిపోవును. వాస్తవంగా గొంగళిపురుగు చనిపోదు. అది ఆ గూడులో అందమైన సీతాకోక చిలుకగా మార్పు చెందుచుండును.

ఇది మనకు దేనిని జ్ఞాపకము చేయుచున్నదనగా లాజరు మరణించినప్పుడు యేసు అతనిని ఎంతో ప్రేమించి లాజరును తిరిగి బ్రతికించుటను మనకు గుర్తు చేయుచున్నది. అదేవిధముగా మనము మన పాపములలో మరణించియుండగా యేసు తన ప్రేమద్వారా మనలను సజీవులునుగా చేసెను.



కీర్తనలు 49:15

15 కాని దేవుడు విలువ చెల్లించి నా ప్రాణాన్ని
విమోచిస్తాడు. సమాధి శక్తి నుండి ఆయన నన్ను
విడుదల చేస్తాడు.



Translated by CLCI Bible College - Nidubrolu